నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

ఆదివారం 10, డిసెంబర్ 2023 పేజీలు: 04





# యశస్వినిరెడ్డి అను నేను..

## ఇచ్చిన మాటకు కట్టుబడిన కాంగ్రెస్..

- మాట తప్పను మడిమ తిప్పను అనే మనస్సున్న యువ శాసన సభ్యురాలు యశస్వినిరెడ్డి
- అసెంబ్లీలో కన్నుల పండువగా సాగిన పాలకుర్తి ఎమ్మెల్యే ప్రమాణస్వీకారం



హైదరబాద్, డిసెంబర్ 10-(నేటి ఫోకస్ న్యూస్):

**అమెరికా నుండి** అసెంబ్లీ వరకు వడివడిగా అడుగులేస్తూ వచ్చిన నేను ప్రజా సేవాకే పునరంకితమైనాను.చిన్న వయస్సులో పాలకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొంది శాసన సభలో అడుగుపెట్టాను. అసెంబ్లీలో కన్నుల పండువగా సాగిన ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారంలో... మామిడాల యశస్వినిరెడ్డి అనే నేను శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం విదేయత చూపుత చూపుతానని సార్వభౌమాధికార సమగ్రతను కాపాడుతానని తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యేగా నా కర్తవ్యాన్ని శ్రద్ధతో అంత:కరణ చిత్తశుద్ధితో భయంగాని, పక్షపాతంగాని, భయంగాని లేకుండా రాజ్యాంగ శాసనాలను అనుసరించి పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరికి న్యాయం చేస్తానని ద్వైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నానని ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు మామిడాల యశస్వినిరెడ్డి. అయితే చిన్న వయస్సులో ఎలాంటి అనుభవం లేకున్నప్పటికీ ప్రజాసేవ చేస్తాననే కాంక్షతో కనిపించారు అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేస్తునప్పుడు.తాను కోరుకుంటున్నట్లు కొలువుదీరిన తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విశ్వసించారు. ఆరు గ్యారెంటీలలో మొదటి రోజు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని మహిళలలకు బస్సులలో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించటం విశేషంగా చెప్పవచ్చు.నేటి నుండి పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం న్యాయం చేస్తానని దృఢసంకల్పంతో ఉన్నారు యశస్వినిరెడ్డి.మరో పక్కా ఐదేళ్ల తన వేతనాన్ని కూడ నియోజకవర్గంలోని అభివృద్ధి పనులకు ఖర్చుచేయు టకు సుముఖంగా ఉన్నారు. ఆమెఆశ,ఆశయం నెరవేరాలని అభిమానులు,శ్రేభిలాషులు కోరుకుంటున్నారు.



# సంప్రదాయాలను ప్రోత్సహించడం అభినందనీయం





- తొర్రూర్ ఎస్సై అరుణ

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 09:**

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రోత్సహిస్తూ లిటిల్ ఫ్లోర్ స్కూల్ యాజమాన్యం ట్రెడిషనల్ డే గా నిర్వహించడం అభినందనీయమని తొరూర్ ఎస్సై అరుణ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ట్రీడిషనల్ డే వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.పాఠశాలలో విద్యార్థులచే అన్ని పండుగలను పాటలు, నృత్యాల రూపంలో ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఎస్సై అరుణ మాట్లాడుతూ సాంప్రదాయాలను ప్రదర్శించడం విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించడం ప్రశంసనీయ మన్నారు.కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ సాంప్ర దాయాలైన తెలంగాణ పండుగలైన వినాయక చవితి ,దసరా,దీపావళి, బోనాలు,బతుకమ్మ శ్రీకృష్ణాష్టమి, సంక్రాంతి ఇతర పండుగల విశిష్టతను విద్యార్థులు తెలుసుకొనే విధంగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్య క్రమంలో డైరెక్టర్లు నాగిరెడ్డి,సంపత్, ప్రిన్సిపాల్ నాగేశ్వర రావు, ఉపాధ్యాయులు మమత,శోభ,రజిని,రమ, స్వాతి, స్వామిని, అరుణ, రాధిక, రోజా, చందన, శ్రమతి, గీత, రామ్మూర్తి, ఓం ప్రకాష్, శ్రీనివాస్, లింగయ్య, దిలీప్, నాగలక్ష్మి తదితరు పాల్గొన్నారు.

# అధైర్యపడొద్దు, కంటికి రెప్పలా కాపాడుకుంట..

## ఓటమి తర్వాత ఎర్రబెల్లి తొలి మీటింగ్..



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 09:**

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిచెందిన మంత్రులలో ఎర్రబెల్లి దయాకర్ రావు ఒకరు. కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లిపై విజయం సాధించారని తెలిసిందే. ఎమ్మెల్యేగా ఓటమి తర్వాత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మొదటిసారిగా నియోజకవర్గ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల ఫలితాలపై పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ కుటుంబసభ్యులు ఎవరూ బాధ పడవద్దని, అధైర్యపడొద్దని.పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని దయాకర్ రావు అన్నారు. సుదీర్ఘ అనుభవం ఉన్న ఎర్రబెల్లి అసెంబ్లీ ఎన్నికల్లో డబుల్ హ్యాట్రిక్ విజయాలు అందుకున్న అతికొద్ది మంది నేతలలో ఒకరు. కేసీఆర్ కేబినెట్ లో మంత్రిగానూ వ్యవహరించారు. పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి, కొడకండ్ల, పెద్దవంగర, తొర్రూరు, రాయపర్తి మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి పాల్గొన్నారు. సమావేశంలో ఓటమి, పార్టీ పరిస్థితి పై కార్యకర్తలతో చర్చించారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ.. పాలకుర్తి ఎమ్మెల్యేగా, మంత్రిగా నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని అన్నారు. రాజకీయాలలో గెలుపు ఓటములు సహజమని, ప్రజా తీర్పును గౌరవిస్తున్నానని చెప్పారు. అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిద్దామని కార్యకర్తలకు దయాకర్ రావు పిలుపునిచ్చారు.

మరణించిన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రమాదవశాత్తూ మరణించిన కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించింది.పార్టీ క్రియాశీల సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి బీఆర్ఎస్ పార్టీ భీమా వర్తింపచేస్తోంది. ఈ క్రమంలోనే పాలకుర్తి నియోజకవర్గంలో తొర్రూర్ పట్టణ కేంద్రం లో 11 వార్డు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త నడిగడ్డ కృష్ణమూర్తి,మండల కేంద్రం లోని ఒంపు తండా గ్రామానికి చెందిన దారంసోత్ సరోజన ప్రమాదవశాత్తు మరణించిన ఇద్దరు పార్టీ కార్యకర్తల బాధిత కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున పార్టీ బీమా చెక్కులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# పాలమూరు జిల్లా వ్యాప్తంగా సోనియమ్మ జన్మదిన వేడుకలు

- ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం
- బర్త్డే రోజు మహిళలకు తీపి కబురు
- జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకుల్లో అంబరాన్నిఅంటిన సంబరాలు..



**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్ డిసెంబర్ 9:**

తెలంగాణ పోరాటాల ప్రతిమ ఫలంగా ఎంతోమంది అమరుల త్యాగాలతో తెలంగాణ స్వరాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ రుణం కాంగ్రెస్ పార్టీ ఛేదించడం జరిగింది. స్వరాష్ట్రంలో గత పది సంవత్సరాల అనంతరం కాంగ్రెస్ పార్టీ విజయకేతనం జరిగింది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శనివారం సోనియమ్మ జన్మదిన వేడుకల సంబరాలు మునిగితేలారు. ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా సోనియమ్మ జన్మదిన వేడుకల సందర్భంగా చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేకులు కట్ చేసి స్వీట్లు పంచుకోవడం జరిగింది. సోనియాగాంధీ 78వ. జన్మదిన వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించుకున్నారు. అదేవిధంగా సోనియమ్మ జన్మదిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణానికి స్వీకారం చుట్టి అన్ని ఆర్టీసీ బస్సు డిపోలో ముందల జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళలోకం ఉచిత ప్రయాణం పట్ల హర్షద్వానాలతో సంతోషం వ్యక్తపరుస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఏది సాధించాలన్న అది కాంగ్రెస్తోనే సాధ్యం అవుతుందని ప్రజానీకం గొంతెత్తి కు వస్తున్నారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, ప్రతి ఒక్కరు జన్మదిన వేడుకల్లో పాల్గొని సంబరాలు నిర్వహించుకున్నారు.



# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సన్మాన సభను విజయవంతం చేయాలి

- నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**ఉప్పల్ నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్ 9:**

మల్లాపూర్లోని గార్డెన్లో జరగబోయే ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సన్మాన సభకు నాచారంలో ఉన్న అన్ని కుల సంఘాలు మరియు అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులు బస్తీ సంఘాలు %దీ=కా% సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు బండారి లక్ష్మారెడ్డి అభిమానులు అందరూ సన్మాన సభలో పాల్గొని విజయవంతం చేయాలని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ కోరారు



# ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఓ వరం

- ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ప్రభుత్వం కాంగ్రెస్
- అచ్చంపేట ఆర్టీసీ బస్సు డిపో దగ్గర జెండా ఊపి ప్రారంభించిన జెడ్పీటీసీ అనురాధ
- ఉచిత పట్ల హర్షధ్వానాలతో మహిళలోకం

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ డిసెంబర్ 9:**

ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి గెలుపు అనంతరం ఇచ్చిన మాటకు నిలబెట్టేందుకు తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆరు గ్యారెంటీ పథకాలు అమలు పరచడంలో మొట్టమొదటిగా శ్రీకారం చుట్టి శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రతి మహిళ ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఉచిత ప్రయాణం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనీ అమ్రాబాద్ జెడ్పీటిసి అనురాధ అన్నారు. శనివారం అచ్చంపేట పట్టణంలోని జడ్పీటిసి అనురాధ సమక్షంలో ఆర్టీసీ బస్సు డిపో దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై మధ్యాహ్నం రెండు గంటలకు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం చేసేందుకు డాక్టర్ అను తర్వాత జెండా ఊపి ప్రారంభించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందు వరుసలో ఉంటాదన్నారు. మిగతా పథకాలు నెల రోజుల్లోపే ప్రజలకు దగ్గరకు చేరుతాయని ఈ సందర్భంగా తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం పట్ల మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట డిపో మేనేజర్ దుర్గాప్రసాద్, డిపో సిఐ రత్నమ్మ, టి ఐ జా రెడ్డి, ఏ డి సి అమృత నాయక్, స్థానిక మున్సిపాలిటీ కౌన్సిలర్ గౌరీ శంకర్, సునీత,శ్రీనివాస్ రెడ్డి, చిట్టెమ్మ, నూరి బేగం , మహిళా నాయకులు శారదమ్మ, సుశీల, ఇతర సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ఆర్టీసీ డిపో బృందం, అభిమానులు పాల్గొన్నారు.








# శ్రీశైలం ఆలయంలో భక్తుల రద్దీ

- వరుస సెలవులతో కిక్కిరిసిన జనం..

**ఉమ్మడి అమ్రాబాద్ మండల ప్రతినిధి- (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 9**

శ్రీశైలం మహా క్షేత్రంలో శనివారం భక్తుల రద్దీ అధిక సంఖ్యలో పెరిగింది. కార్తీక మాసం సందర్భంగా వారం చివరిలో వరుసగా సెలవులు రావడంతో తెలంగాణ మరియు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో మహాశివుని దర్శించుకోవడానికి తరలివచ్చారు. బత్తుల రద్దీ కారణంగా శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారి మననూర్ అటవీశాఖ  చెక్ పోస్ట్ మరియు దోమల పెంట ,ఈగలపెంట,మన్ననూర్ శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారి వాహనాలతో భారీగా రద్దీ ఏర్పడింది. శ్రీశైల దేవస్థానం నుంచి కిలోమీటర్ల మేరా శ్రీశైలం ఘాట్ రోడ్డులో కిలోమీటర్ల మేర వాహనాలు ట్రాఫిక్ జామ్ అయ్యి గంటలకు వాహనాలు నిలిచిపోయాయి. దీంతో భక్తులు ఇబ్బందులకు గురయ్యారని అధికారులు తెలిపారు. రెండో శనివారం మరియు ఆదివారం వరుస సెలవులు రావడంతో మరియు కార్తీక మాసం చివరి రోజులు కావడంతో శ్రీశైలానికి భక్తులు భారీగా తరలి వస్తున్నారు. భక్తుల రద్దీ కారణంగా శ్రీశైల దేవస్థానంలో అభిషేకాలు స్వామివారి స్పర్శ దర్శనాలు రద్దు చేశారు. భక్తులందరికీ అలంకార దర్శనాలు మాత్రమే అనుమతినిస్తున్నామని ఆలయ అధికారులు తెలిపారు. అదేవిధంగా వరస సెలవులు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు.











